నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 6 సెప్టెంబర్ 2025 12 పేజీలు


# బై బై గణేషా..

## - భక్తి శ్రద్ధలతో వినాయకుల శోభయాత్ర
## - పోలీసుల భారీ బందోబస్తు







**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకొన్న గణనాథులు చివరి రోజు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, వాహనాల్లో నిలిపి మండపాల వద్ద నుండి గణపతి బొప్పా మోరియా అంటూ భారీగా శోభ యాత్ర నిర్వహించి, డప్పు చప్పుళ్ళు, డిజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ సాగనంపుతూ నిమజ్జనం చేశారు. గణనాథుల నిమజ్జనం కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

(వివరాలు లోపలి పేజిల్లో)









### అంకితభావంతో
# ఉపాధ్యాయులకు గుర్తింపు

- విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం
- 17మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2లో



**సూర్య రాజన్న సిరిసిల్ల.**




### ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ
# జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి అమర్ నగర్ చౌరస్తా వద్ద గల స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింత కుంట విజయరమణా రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని (మిగతా 2లో)



# అంకితభావంతో ఉపాధ్యాయులకు గుర్తింపు

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అతిథులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇందులో భాగంగా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని వెల్లడించారు. అలాగే ఏ టి సి సెంటర్లు మంజూరు చేసిందని దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అది పుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి



చేస్తారని వివరించారు. రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్న స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఉత్తమ అవార్డులు పొందిన టీచర్లను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉపాధ్యా యులు కూడా విశేష కృషి చేసి అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**- జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక అవ్వాలి**
జిల్లాలోని టీచర్లు జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా టీచర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఆయన సేవాగుణం, అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. రాధాకృష్ణన్ తనకు వచ్చే జీతంలో 75 శాతం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించే వారిని గుర్తు చేశారు. హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించారని, బ్రిటిష్ ఇండియా లో నైట్ హుడ్ అవార్డు స్వీకరించారని గుర్తు చేశారు. భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, విద్యావిధానం గొప్పదని తన రచనల్లో వివరించారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన సేవా గుణం, ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విలువైన సేవలు ఆయనను ఇప్పటికీ నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. తనది మద్రాస్ రాష్ట్రమైన కూడా కలకత్తా ఇతర ప్రాంతాల్లో సేవలందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులందరూ అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే.**
చకినాల శ్రీనివాస్, గుర్రం కృష్ణారెడ్డి, కైరి పద్మ, సీహెచ్ సత్తయ్య, గోలి రాధాకిషన్, అరుకాల బాల్ రెడ్డి, బోగారపు నవీన్, కట్ట రవీందర్, గోవులకొండ శ్రీనివాస్, ఎన్ దేవేందర్, నరహరి నాగమణి, జంగిటి రాజు, పీచు సుభాష్ రెడ్డి, గుండమనేని మహేందర్ రావు, దిడిగం స్రవంతి, బద్దం రవీందర్ ఒరుగంటి పద్మకళకు అవార్డులు అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, డీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**
వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్దపల్లిలో నివాసం ఉంటున్న 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. ఈ సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ వాలుక హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, గవర్నమెంట్ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ రాంరెడ్డి, సీనియర్ హెడ్ మాస్టర్ చాట్ల ఆగయ్య, పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వేగోళం సత్యనారాయణ, ట్రెజరర్ కర్రే ప్రవీణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామస్వామి, కార్యవర్గ సభ్యులు కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, కనకయ్య, ఫణిందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ప్రైవేట్ థియేటర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

## - అన్ని హంగులతో వేడుకలకు వేదికగా రేవతి సెలబ్రేషన్స్

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అతి పెద్దదైన ప్రైవేట్ థియేటర్ రేవతి సెలబ్రేషన్స్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్తచెరువు సమీపంలో రేవతి డిజిటల్ ఫోటో స్టూడియో వారి ఆధ్వర్యంలో ఈ ప్రైవేటు థియేటర్ నిర్మించారు. థియేటర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాలకు అందుబాటులో తమ జీవితంలో ప్రత్యేకమైన రోజులను సెలబ్రేట్ చేసుకునేలా ఇలాంటి ఒక థియేటర్ నిర్మించడం సంతోషకరమని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు లాంటి వేడుకలే కాకుండా కార్పొరేట్ మీటింగ్స్ సైతం చేసుకునేలా ఈ ప్రైవేట్ థియేటర్ రూపొందించినట్లు రేవతి సెలబ్రేషన్స్ అధినేత గజ్జె నవీన్



కుమార్ తెలిపారు. థియేటర్లో 4కె నాణ్యతతో కూడిన సినిమాలను డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టంతో వీక్షించవచ్చని ఆయన వెల్లడించారు. 16 నుండి 20 మంది వరకు అతిథులతో తమ శుభకార్యాలు,వేడుకలను ఈ థియేటర్లో నిర్వహించుకోవడం ద్వారా తమ ప్రత్యేకమైన రోజులను మధురానుభూతిగా మార్చుకోవచ్చని తెలిపారు. రేవతి సెలబ్రేషన్స్ ప్రైవేట్ థియేటర్లో ఏసీ థియేటర్ తో పాటు అతిథులకు డైనింగ్ హాల్, ఫోటో సెషన్ కోసం అవసరమైన సెట్టింగ్స్ అందుబాటులో ఉంటాయని, అవసరమైతే వినియోగదారుల కోరిక మేరకు వారు కోరిన విధంగా డెకరేషన్ చేసి ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడం అమర్నాథ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, సూర దేవరాజ్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బొజ్జ గణపయ్యకు వీడ్కోలు

## - భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

**సూర్య, వీణవంక**
ఆదిదేవుడైన వినాయకుడికి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి చివరి రోజు శుక్రవారం నిమజ్జనం సందర్భంగా బొజ్జ గణపయ్యకు ప్రజలు, భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. వీణవంక మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. గణేష్ నిమజ్జనం వద్ద ఏర్పాటు చేసిన అధికారులు చేశారు. మండలంలో నెలకొల్పిన వినాయక విగ్రహాల తో పాటు మరి కొన్ని చిన్న వినాయకులను ఊరేగింపుగా వాహనాలలో తీసుకొని వెళ్లారు. వినాయక విగ్రహాలకు ఉద్వాసన పూజల అనంతరం రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలు చేసిన వినాయక విగ్రహాల వాహనాలను మేళ తాళాలతో నృత్యాలు, కోలాట బృందాల మధ్య చేస్తూ భక్తులు యూత్ సభ్యులు నిమజ్జనానికి తీసుకొని వెళ్లారు. నిమజ్జనం కోసం అధికారులు పూర్తి ఏర్పాటు చేశారు. ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి వంచన సంఘటన జరగకుండా ముందస్తుగా పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశామని తెలిపారు.



# ఆకట్టుకున్న మహిళల కోలాటం

**సూర్య, హుజురాబాద్**
హుజూరాబాద్ పట్టణంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్రలో మామిండ్లవాడలోని సిటి సెంట్రల్ వినాయక విగ్రహం ముందు మహిళలు నిర్వహించిన కోలాటం అందరిని ఆకట్టుకుంది. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని వాహనాన్ని అందంగా అలంకరించి వాహన ముందు మహిళలంతా కోలాటాలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలి వెళ్లారు. మహిళలతో పాటు పిల్లలు వారితో కలిసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ శ్వేత, క్యాస శోభ, నవ్య, హరిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచేంతవరకు వదిలిపెట్టం

## - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ

**సూర్య - మానకొండూర్ :**
వికలాంగులకు, చేయూత పెన్షనారులకు కొత్త పింఛన్లు పెంచేంత వరకు తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కారు పై ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షులు పద్మశ్రీ మందక్రిష్ణమాదిగ పిలుపు నిచ్చారు. మానకొండూర్ లోని నియోజకవర్గ పింఛన్ దారులతో శుక్రవారం మహాగర్జన సన్నాహక సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల పింఛన్దారులందరికి పింఛన్లు పెంచుతామని, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు అయి 21 నెలలు దాటిన పింఛన్లను పెంచక పెన్షన్ దారులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నా దని ఆయన ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రతి పక్షనేత కేసీఆర్ మాట్లాడక పోవడంతో ఆయన కూడా మోసం చేసినట్లేనని విమర్శించారు.గత ఎన్నికలలో రూ. 6వేల పింఛన్లు పెంచుతామని హామీలు ఇచ్చి 21 నెలలు దాటిన పెన్షన్లను పెంచక మోసం చేస్తుందన్నారు.దశల వారిగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లపల్లి పోల్, వినగందుల శ్రీనివాస్, మల్లేశం, రాజయ్య, సుదర్శన్ తో పాటు వికలాంగులు చేయూత పింఛన్ దారులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 6 సెప్టెంబర్ 2025 3


# త్వరలోనే మూడపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - కమ్యూనిటి భవన నిర్మాణనికి భూమి పూజ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**

త్వరలోనే మూడపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం మూడ పల్లి గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిటీ భవనాలు పలు సమస్యల పరిష్కారానికి వేదిక లుగా నిలుస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు



మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..మూడపల్లి గ్రామంతో తనకు 1995 నుండి అనుబంధం ఉందని తెలిపారు. మూడపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మూడపల్లి-హన్మజిపేట, ఎనగల్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణము కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ మధు, నాయకులు వేల్పుల దేవ స్వామి, బాణాల రవీందర్ రెడ్డి, బాబురావు, పుల్కాం మోహన్, సత్యనారాయణ, వివిధ కమ్యూనిటీల నాయకులు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గీతే

### - సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గీతే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా



తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ ప్రభుత్వం రిటర్మెంట్ ఎంప్లాయిస్ సర్వ సభ సమావేశం

**సూర్య ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ పట్టణ తెలంగాణ స్టేట్ విశ్రాంతి ఉద్యోగులు సర్వసభ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పెన్షన్ రిటైర్మెంట్ దారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వ సీనియర్ రిటైర్మెంట్ ఉద్యోగులు ఎంతోమందికి సేవలందిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ సీనియర్ రిటైర్మెంట్ పెన్షన్ దారులకు సన్మానం శాలువతో ఘనంగా సన్మానం నిర్వహించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులు సమస్యల పరిష్కారంలో గాని పెన్షన్లు




ఎన్నో ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను సంబంధించిన ప్రతి సమస్యను పూర్తిగా తీసుకునే వారికి సేవలు అందించాలని తెలిపారు. మండలంలో ప్రభుత్వ పెన్షన్దారులు తీసుకుంటున్న వారు ఈ సంఘంలో చేరాలని తెలిపారు. ఈ సంఘంలో సేవలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విశ్రాంతి ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి కాబట్టి వివిధ ఆస్పత్రుల ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరికి సపోర్ట్ చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఇప్పటివరకు సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వాటికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్దాం అని కోరారు. నూతన ఎన్నిక కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకు న్నారు. వారిలో అధ్యక్షుడు కె.గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.తుకారాం గాంధీ, క్యాషియర్ పి. బాల్ ఎల్లయ్య, అక్క పెల్లి రాంచందర్, కొండం మచ్చ చందన్ రెడ్డి, జిల కంటి లక్ష్మణరావు,పిట్ల విట్టల్, నిమ్మాటి ప్రభాకర్ రావు, వద్దకుంద్ల చంద్రం, కొరెట్ల ఎల్లారెడ్డి నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ తెలంగాణ స్టేట్ రిటైర్మెంట్ ఉద్యోగులకు పెన్షన్దారులకు ప్రతి సమస్యలను తోడ్పాటు ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద లింగాపూర్లో కొండచిలువ హతం

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో శుక్రవారం కొండ చిలువ కలకలం సృష్టించింది. ఆ గ్రామానికి చెందిన దర్శనం కొమురయ్య రోజువారీగా తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. వరి చేనులో అలజడి గమనించిన కొమురయ్య చూడడంతో కొండచిలువ కనిపించింది. దీంతో ఒక్కసారిగా కేకలు వేస్తూ బయటకు వచ్చి, స్థానికులను చుట్టుపక్కల వారిని పిలిచాడు. స్థానికుల సహాయంతో కొండచిలువను బయటకు తీసి గొడ్డలితో నరికి చంపారు. అనంతరం కొండచిలువను తీసు కొని ఊరి చివరలో పడవేసినట్లు తెలిపారు.



## మున్నూరు కాపు సభ్యత్వ నమోదు

### - ప్రారంభించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు కుల స్తులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సభ్యత్వం మున్నూరు కాపు కుల బాంధవులు ప్రతి ఒక్కరు తీసుకోవాలని దీనివల్ల రాష్ట్రంలో కాపుల సంఖ్య తెలిపోతుందని సూచించారు. మున్నూరు కాపుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం రవి, పల్లె శ్రీనివాస్, వేషాల రాజు, వేశాల పెద్ద రామచంద్రం, దేశాల చిన్న రామచంద్రం, దేశెట్టి శంకర్, దేశెట్టి మల్లేశం, జిల్లెల్ల రాజయ్య, సిరిపురం శంకర్, అక్కపెల్లి నాగరాజు, నాయకపు స్వామి తదితరులు ఉన్నారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా

## జి కృష్ణారెడ్డి, ఎ న్ నాగమణి

### - అభినందించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గుర్రం కృష్ణారెడ్డి, సనుగుల ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు నాతరి నాగమణిలు జిల్లా సమీకృత కార్యాలయం లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా అవార్డులు తిడుకొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా సందర్భంగా మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు వంగ తిరుపతి, సనుగుల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముకేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమి పూజ

**సూర్య బోయినపల్లి**



మండలం కొదురు పాక ఆర్ అండ్ కాలనీలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి శుక్ర వారం నాయకులు యువకులు మహిళలు, గ్రామ ప్రజలు భూమి పూజ నిర్వహిం చారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు. గతంలోనే ఆర్ అండ్ ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి నూతనంగా నిర్మిస్తున్న ఆలయ సమీపంలో 24 గుంటల స్థలాన్ని కేటాయిం చారు. రాబోయే బతుకమ్మ పండుగ నాటికి మహిళలకు బతుకమ్మ తెప్ప అందుబాటులోకి తీసుక రానున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాస్, ఒజ్జల మహేందర్, నాగుల నాగరాజు తాడి గోప్పుల మురళి, జోగినపల్లి సత్యనారాయణ బాలాగోని శ్రీనివాస్, నాగుల వంశీ గౌడ్, కొండల్ రావు, శ్రీనివాస్, మహేందర్, తిరుపతి,శ్రీకాంత్, ప్రశాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 6 సెప్టెంబర్ 2025 4


# ఏకరూప దుస్తులు... మంగళహారతులు...

## - చూపరులను ఆకట్టుకున్న గణపతి శోభాయాత్ర

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం గణపతుల నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. సుమారు 120 గణపతులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. కాగా పట్టణంలోని పురానిపేట స్నేహ గణేష్ భక్త భజన మండలి వారి నిమజ్జనం వేడుకలు చూప రులను ఆకట్టుకున్నాయి. భజన మండలి భక్తులు అందరు ఏకరూప దుస్తులు ధరించి భక్తి పాటలు, డప్పుల చప్పుల్లతో ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. మహిళలు కూడా ఏకరూప దుస్తులను ధరించి మంగళ హారతులతో గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. పురాణిపేట నుండి టవర్, లడ్డు ఖాజా చౌరస్తా, తీన్ ఖని చౌరస్తా మీదుగా చింతకుంట చెరువు వరకు భజనలు చేస్తూ శోభాయాత్ర కొనసాగగా నిమజ్జనం వేడుకలు చూడటానికి తరలి వచ్చిన భక్తులు స్నేహ గణేష్ భక్త భజన మండలి వారి శోభాయాత్రను ఆసక్తిగా తిలకించారు. భక్తి మాటున కొందరు వికృత నృత్యాలు, వింత వేష దారణ, మద్యం సేవించి రెచ్చిపోయి డాన్స్ లు చేస్తూ గణపతిని నిమజ్జనం చేస్తున్న నేపథ్యంలో సంప్రదాయ దుస్తులు ధరించి భజనలు చేస్తూ గణపతికి మంగళ హారతులతో వీడ్కోలు పలికిన స్నేహ గణేష్ భక్త భజన మండలిని పలువురు అభినందించారు. ఈ శోభాయాత్రలో నాగ రాజు, సిరి పురం నవీన్, సిరిపురం గంగాధర్, జిడిగే శ్రీనివాస్, తుక్కయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసేది ఉపాధ్యాయులు

## - మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

**సూర్యరాయికల్**



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి, దేశానికి మార్గదర్శకుల ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు అని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 మంది ఉపాధ్యాయులను సాలువా,మెమొంటోతో ఘనంగా సన్మానించారు. భారతరత్న అవార్డు గ్రహీత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని,అలాంటి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు. తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,డిసి బత్తిని భూమయ్య,కోశాధికారి బెక్కెం తిరుపతి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్,ఆడెపు రాంప్రసాద్,ఎర్ర సుమన్, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, ఉపాధ్యాయులు కుంభాల శ్రీనివాస్, రాపర్తి నర్సయ్య, కడకుంట్ల అభయ్ రాజ్, బెజ్జంకి హరికృష్ణ,ఆడెపు సుజాత,మచ్చ చంద్రకళ,ధ్యావన పెల్లి సురేందర్, పుర్రె రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా సిద్ధి బుద్ధి వినాయక సమేత కళ్యాణ మహోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణం అనుసంధాన గ్రామం అయిన ఎకిన్ పూర్‌లోని గుడేటికాపు రెడ్డి సంఘం భవనంలో రైతు పరివారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని వద్ద గురువారం సిద్ధి బుద్ధి వినాయక సమేత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎకిన్‌పూర్ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం విశేషం. పలువురు భక్తులు, గ్రామ ప్రజలు ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య, సంప్రదాయబద్ధంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. భక్తుల కోలాహలం, మంగళ వాయిద్యాల ధ్వనుల మధ్య జరిగిన ఈ వేడుక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. కళ్యాణం అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరికీ రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రైతు పరివారం సభ్యులు విశేష కృషి చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రైతు పరివారం నిర్వాహకులు మాట్లాడుతూ, "మట్టి వినాయకుని ప్రతిష్టించి, సిద్ధి బుద్ధి వినాయక సమేత కళ్యాణం నిర్వహించడం ద్వారా గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకుంటున్నాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేస్తాం" అని తెలిపారు.

# రూ 2,50,000 ధర పలికిన వెలమ సంక్షేమ మండలి ఘననాథుని లడ్డు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డుకు వెలమ సంక్షేమ మండలి, గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో వెల్గొండ గ్రామానికీ చెందిన కనపర్తి రమణా రావు రూ. 2,50,000 కు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రమణా రావు దంపతులు, కుటుంబ సభ్యులను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించ సన్మానించారు. గత ఏడాది పద్మనాయక వెలమ సంక్షేమమండలి గణనాథుని లడ్డు వేలం వేయగా ఒక లక్ష 77 వేల ధర పలికింది. కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి కార్యదర్శి దన్నపనేని వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు దివాకర్ రావు, కమలాకర్ రావు,కోశాధికారి ఎన్నమనేని కృష్ణారావు, సంఘటిత కార్యదర్శి ప్రశాంత్ రావు,రవీందర్ రావు,మహిళా కార్యవర్గ సభ్యులు బోయినపల్లి హరిప్రియ, కార్యవర్గ సభ్యులు అజయ్ రావు, మేన్నెని సురేందర్ రావు, అనిల్ రావు, సురేందర్ రావు, రామ్ గోపాల్ రావు,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాగి రామారావు, ప్రధాన కార్యదర్శి మాదాడి సతీష్ రావు, ఉపాధ్యక్షులు సత్యం రావు, రమేష్ రావు, సంతోష్ రావు, కోశాధికారి పైడిపల్లి సత్యనారాయణ రావు, కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు, నర్సింగరావు, రవీందర్ రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కోలాటాల మధ్య గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

**సూర్యరాయికల్**



పల్లెల్లో, పట్టణాలలో చిన్నారులు, మహిళల కోలాటాలు,ఆటపాటల మధ్య గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని రామాజీపేట,ఇటిక్యాల,అల్లిపూర్, మైతాపూర్,భూపతి పూర్,కొత్తపేట, తదితర గ్రామాల్లో చిన్నారులు, మహిళలు, యూత్ సభ్యులు కోలాటాలు వేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో వినాయకుని నిమజ్జనం చేశారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ల రాజన్న, వోద్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, దేవి, మానస, భాను, లావణ్య, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రూ 51000 పలికిన రెడ్డి కన్వెన్షన్ హాల్ వినాయకుని లడ్డు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల రెడ్డి సంఘం కన్వెన్షన్ హాల్‌లో వినాయకుడి సన్నిధిలో లడ్డును శుక్రవారం వేలం వేశారు. రూ. 51000లకు గుర్రాల వినుత్న రెడ్డి- అనుకేత్ రెడ్డి దంపతులు లడ్డు దక్కించుకున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వేలంపాటలో లడ్డు దక్కించుకున్న దంపతులను అభినందించారు. వారికి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎల్లాల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి తగ్గింపు హర్షణీయం

**సూర్య మల్లాపూర్**



జిఎస్టి తగ్గింపుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఎంపి ధర్మపురి అరవింద్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిఎస్టి తగ్గింపు నిర్ణయంలో ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్య తరగతి కుటుంబాలకు, యువతకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, బిజెపి మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, బండి స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు శివరాత్రి వెంకటేష్, ఉపాధ్యక్షులు ధర్మరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లిరా... గణపయ్య...

## - భక్తిశ్రద్ధలతో వినాయకుడికి వీడ్కోలు
## - గ్రామ గ్రామాన వినాయక నిమజ్జనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భాద్రపద మాసంలోని చతుర్థి తిథి నుండి తొమ్మి ది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజించిన ఆది దేవుడు వినాయకుడిని గంగమ్మ తల్లి ఒడికి ప్రజలు, భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని హుస్సేన్ మియా వాగు, మానేరు నది లలో విగ్నేశ్వర స్వాములవారిని శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ఆనంద కోలాహల మధ్య నిర్వహించారు.



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామా ల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను అందంగా అలంకరించిన వాహనాల్లో దప్పు చప్పులతో, భజన సంకీర్తనలతో, మహిళల కోలాటాలతో గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం కోసం పోలీస్ శాఖ, పంచాయతీ, రెవిన్యూ, విద్యుత్ శాఖలు సమన్వ యంతో మండపాల నిర్వాహకులకు నిమజ్జనం సమయాన్ని కేటాయించారు. దానికి అనుగు ణంగా మండపాల నిర్వాహకులు వారికి కేటా యించిన రూట్ లో తమ వినాయక విగ్రహాలను అందంగా అలంకరింపజేసుకొని భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామా ల్లో తండోపతండాలుగా భక్తులు తరలివచ్చి



వినాయక విగ్రహానికి మంగళ హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వ హించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండపాల వద్ద లడ్డు ప్రసాదం కు వేలం పాటలు, డ్రా లు నిర్వహించి భక్తులకు అందజేశారు. నిర్వాహకులు పులిహెూర, అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వ హించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ తమ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహిద్దాం

## - సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు - శ్రీనిధి అపార్ట్మెంట్ కుటుంబాలకు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించి, ముందు జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్య దర్శి కె.ఎస్.వాసు అన్నారు. గోదావరిఖని కళ్యా ణ్ నగర్ లోని శ్రీనిధి టవర్స్ అపార్ట్మెంట్లో శుక్రవారం గణేష్ నవరాత్రుల ఉత్సవాల ముగిం పు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి సహకారంతో అపార్ట్మెంట్లోని కుటుంబా



లకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీరదానాలపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని వివరించ డంతో పాటు అవయవదనాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ కమిటీ ప్రతినిధులను సత్కరించారు. పిల్లలు, మహిళలు భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేస్తూ గణనాథుని శోభాయాత్ర నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి టవర్స్ గౌరవాధ్యక్షులు విశ్వనాథం, సలహాదారులు విజయ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి రామచంద్రం, కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు, శ్రీనిధి టవర్స్ వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్, బ్రహ్మాచారి, సమ్మయ్య, స్వామి, సత్తయ్య, సురేందర్ తిరుపతి రెడ్డి, కోటేశ్వర్, దేవదర్శన్ రెడ్డి, సత్తయ్య, రామ్మూర్తి, రంగ జ్యోతి, స్వరూప, సునీత, సుమతి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి - ప్రాణదాతలుగా నిలువండి

**- గరిగంటి కుమార్ ఆధ్వర్యంలో**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ ఆర్జి–2 టీం తరపున, గరిగంటి కుమార్ ఆధ్వర్యంలో శుక్ర వారం రోజున గోదావరిఖని ఏరియా హాస్పిటల్లో జరిగిన రక్తదాన కార్యక్రమం ఎంతో అర్ధవంతంగా, హృదయాన్ని తాకే విధంగా సాగింది.ఈ సందర్భంగా సింగరేణి కార్మికుడు ఠాకూర్ హరి కుమార్సింగ్ (రాజు సింగ్) రక్తదానం చేయడం జరిగింది. రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ప్రాణ రక్షణ కోసం సమయానికి అందించిన ఈ రక్తం ఒక కొత్త జీవానికి నాంది పలికింది.సాధారణంగా రక్తదానం అంటే ఒక వ్యక్తి నుండి మరొకరికీ రక్తాన్ని అందించడం మాత్రమే కాదు అది జీవన దానం, మానవత్వానికి ప్రతీక. ఈ సందర్భంలో సింగరేణి కార్మికులు చూపిన త్యాగం, సహకారం, సహానుభూతి మనకు నిజమైన ఐక్యతా భావనను గుర్తు చేస్తుంది. రిటైర్డ్ ఉద్యోగి కోసం తమ సోదరత్వాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తూ ముందుకు వచ్చిన హరికుమార్సింగ్ చేసిన ఈ సేవ, సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని అందించింది.సింగరేణి కుటుంబం ఎప్పుడూ ఒకరికి కష్టం వస్తే అందరం తోడుగా ఉంటాం అన్న భావజాలంతో ముందుకు సాగుతుంది. ఈ రక్తదానం ఘట్టం ఆ ఆత్మీయతకు, హృదయదాతృత్వానికి మరో సాక్ష్యంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది స్ఫూర్తి పొందేలా చేస్తాయి.ఇది మన సింగరేణి కార్మికుల ఐక్యత, మానవత్వం, హృదయపూర్వక దాతృత్వానికి నిలువెత్తు ఉదాహరణ.

## ఆర్ ఎం పి ఇంటి ముందు ఆందోళన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఆర్.ఎం.పి వైద్యం వికటించి మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆర్.ఎం.పి ఇంటిముందు కూర్చొని ఆందోళన చేసిన సంఘటన శుక్రవారం పెద్దపల్లి మండలంలోని చీకు రాయిలో చోటుచేసుకుంది.బాధిత కుటుంబం సభ్యులు తెలిపిన వివరాల మేర కు గ్రామానికి చెందిన మొండెద్దుల అంజి గత వారం రోజుల క్రితం జ్వరంతో భాడపడుతూ ఆర్ఎంపి వద్దకు వచ్చారు. ఆర్ఎంపి ప్రథమ చికిత్స చేసి మెరు గైన వైద్యం అందించాలని సూచించగా కుటుంబీకులు పెద్దపల్లి ఓ ప్రైవేట్ ఆసు పత్రికి తరలించారు.అక్కడ కూడా తగ్గకపోవడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసు పత్రి తరలించగా వైద్యులు అంజి మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటన స్థలానికి రూరల్ ఎస్సై మల్లేష్ చేరుకొని వారికి నచ్చ చెప్పి విరమింప చేశారు.

## శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్‌కు ఘన సన్మానం

**సూర్య-సుల్తానాబాద్**




జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకుని గురుస్ స్టూడెం ట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్‌ను ప్రముఖ కామేడి యన్, ఉపాధ్యాయుడు రాదండి సదయ్య తో పాటు సంస్థ ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారి కమలాకర్ గురుస్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టాటా... బాయ్... బాయ్...



కమాన్ పూర్ మండలం లోని గుండారం రిజర్వా యర్‌లో శుక్రవారం వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం... మండలంలోని చుట్టూ పక్కల గ్రామాల నుండి వినాయకులను తీసుకొని వచ్చి ఈ రిజర్వాయర్ లో నిమజ్జనం చేశారు.

**- పీవీరావు,**
**సూర్య సెంటినరీ కాలనీ**

## డిపివోకు ఘన సన్మానం...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లాలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చ య్యని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీఎల్పీ వో వేణుగోపాల్, తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ సెంట్రల్ ఫోరమ్ పెద్ద పల్లి జిల్లా అధ్యక్షులు డి.నిశాంత్ రావు, ఉపాధ్యక్షులు జె.శరత్ బాబు, రవి, శ్రీనివాస్, ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య- సుల్తానాబాద్**




జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో గర్రెపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలోని 30 మంది ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు, లెక్చరర్లను క్లబ్ ప్రతినిధులతో కలిసి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బతుకమ్మ పండుగ దృష్ట్యా 100 కోలాటం కోలలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా తిరుమల్ రావు విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతి నిధులు మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, పండితుడు, తత్వవేత్త, దేశ మొట్ట మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలను అం దించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రతి ఏటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, పూసాల సాంబమూర్తి, తమ్మనవేని సతీష్, పూసాల రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామాల్లో వినాయకుని శోభాయాత్ర

**సూర్య ఎలిగేడు**



తొమ్మిది రోజుల పాటు వినాయ కుని పూజలు చేసి నిర్వాహ కులు శుక్రవా రం విఘ్నేశ్వ రుని ఉత్సవ విగ్రహాలను శోభయాత్రగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతు లతో తరలివచ్చి దర్శించుకున్నారు. కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చెరువులలో నిమజ్జనం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలిగేడు ఎస్ఐ మధుకర్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించి ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

## - నృత్యాలు, పాటలతో వినాయక విగ్రహాల ఊరేగింపు

**సూర్య, హుజురాబాద్**

తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలు అందుకున్న గణేశుడు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో భక్తుల కోలాటాల మధ్య నృత్యాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి ఎస్ఆర్ఎస్పీ కాలువలో నిమజ్జనం జరిపారు. హుజురాబాద్ పట్టణంలో ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు, రుద్రాభిషేకం, శాకంబరి పూజలు, ముగ్గుల పోటీలు, అన్నదానాలు, భజనలు నిర్వహించారు. పట్టణంలోని పలు భక్త సమాజాల వారు అన్నదానాలు నిర్వహించగా మామిండ్లవాడలోని సిటీ సెంట్రల్ వినాయక మండపం వద్ద ఐదు క్వింటాల బియ్యంతో అన్నదానం నిర్వహించారు.







శుక్రవారం వినాయక మంటప నిర్వాహకులు వాహనాలపై అందంగా అలంకరింపచేసి భక్త బృందం సభ్యులతో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ శోభాయమానంగా హుజురాబాద్ పట్టణంలోని పలు వీధుల గుండా నిమజ్జనానికి తరలి వెళ్లారు. నిమజ్జనానికి తరలి వెళ్లే వినాయక వాహనాలకు ఎలాంటి అవరోధాలు కలవకుండా వినాయక నిమజ్జన సమితిని ఏర్పాటు చేసి అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతి విగ్రహానికి స్వాగతాలు పలకడమే కాకుండా అందంగా అలంకరించిన వినాయక విగ్రహ నిర్వాహకులకు బహుమతులు కూడా అందచేశారు. వినాయక నిమజ్జనం కోసం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేం దుకు పోలీసులు మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖ, నీటిపారుదల శాఖ, ఫైర్ తదితర శాఖలన్నీ సమన్వయంతో ఏర్పాట్లు చేశాయి. గురువారం జిల్లా సిపి గౌస్ ఆలం ఏర్పాట్లను సమీక్షించారు. నిమజ్జన ప్రాంతంలో వైద్య ఆరోగ్యశాఖ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఇంచార్జి ఏసిపి శ్రీనివాస్ జీ, టౌన్ సిఐ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, రూరల్ సిఐ పులి వెంకట్, ఎస్ఐ యూనస్ అలీ, నిమజ్జన సమితి అధ్యక్షులు బుర్ర నటరాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్ద శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ. నిత్యవసరలపై జిఎస్టి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి బడుగు బలహీన వర్గాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయడం చాలా సంతోషకరమని కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, ఠాగూర్ పవన్ సింగ్, ఇట్యాల రాము, ముద్దం రాము, కార్యదర్శులు గడ్డల లక్ష్మి, ముద్దం గంగారెడ్డి, కోశాధికారి మర్రిపల్లి సాగర్, బిజెపి జిల్లా నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, రాగిళ్ల నారాయణ, జ్ఞానేశ్వర్, కాయతి శంకర్, కడార్ల లావణ్య, సాంబారి కళావతి, బిజెపి నాయకులు గుండేటి గోపి, మామిడాల కవిత, మేకల లక్ష్మి, సోమలక్ష్మి, ఒడ్నాల మహేష్, కొంద్ర రవితేజ, నక్క జీవన్, కొప్పు భాస్కర్, జంబుకా శివ, కుక్కల ధర్మేందర్, రామచంద్రం, జున్ను సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోడీ, ఎంపీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య,రాయికల్**



కేంద్ర ప్రభు త్వం సామా న్యులకు నిత్యా వసర వస్తువులపై పన్ను రేట్లను భారీగా తగ్గించి,జీఎస్టీ పాలక మండలి తీసుకున్న నిర్ణయంపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాయికల్ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పట్టణ,మండల అధ్యక్షులు మాట్లాడుతూ నిత్యవసర వస్తువులపై,వ్యవసాయ రైతుల పనిముట్లపై జీఎస్టీ తగ్గిస్తూ,బీమా పాలసీలపై జిఎస్టి ఎత్తివేస్తూ తీసుకున్న నిర్ణయం హర్షనీ,ఎల్లప్పుడూ సామాన్యులకు అండగా భాజాపా ప్రభుత్వం నిలుస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ,మండల అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి,ఆకుల మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ,కురుమ నారాయణరెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి భూమేష్, సంజీవ్,ఉపాధ్యక్షులు కడర్ల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,ఉడుత రవీందర్,సంకోజి మహేష్,ఎస్టి మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్,అల్లే నరసయ్య,మల్లేష్ యాదవ్, సతీష్,రాము, గంగరాజు,గంగాధర్ నాయక్,సతీష్, రైతు నాయకులు మహేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- నిత్యవసరా వస్తువులపై జీఎస్టీ తగ్గింపు పై బిజెపి శ్రేణుల హర్షం**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టి తగ్గిస్తూ ప్రతిపాదించిన సంస్కరణలు జీఎస్టి కౌన్సిల్ ఏకాభిప్రాయానికి రావడం గర్వకారణమని సామాన్య ప్రజలకు మరింత మెరుగైన జీవన సౌకర్యాలను కల్పించడంతోపాటు రైతులు మధ్యతరగతి మహిళలు యువతకు లాభం కలిగించేలా అన్ని వర్గాల ప్రజలకు ఈ సంస్కరణల దోహదపడతాయని అన్నారు. దేశ ప్రజలకు జీఎస్టి తగ్గించినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, నాయకులు రాజు గౌడ్ దేవేందర్ గౌడ్ డాక్టర్ సత్యనారాయణ శ్రీనివాస్ మోహన్ నర్సింలు నాగరాజు గౌడ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి 108 ప్రసాదాలు నైవేద్యం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్‌లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణనాథునికి 108 ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి 108 ప్రసాదాలు వినాయకునికి నైవేద్యంగా సమర్పించారు. ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్, అధ్యక్షులు ముత్యాల గంగాధర్,ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు,ఉపాధ్యక్షులు పడాల వెంకటేశ్వరరావు,కోశాధికారి చెన్న శ్రీనివాస్,సహాయ కార్యదర్శి చింతకుంట రాకేష్,ప్రచార కార్యదర్శి నీలకంఠ శ్రీనివాసరాజు,గౌరవ సలహాదారు రేగుల మోహన్, రాజోలి భూమయ్య,తోడూరి సతీష్ గౌడ్,చౌడారపు రాంప్రసాద్, ఆడెపు కిరణ్ కుమార్,అక్కెనపల్లి వెంకటరమణ,కార్యవర్గ సభ్యులు ఇల్లెందుల వెంకట్రాములు,జక్కుల లక్ష్మీనర్సయ్య,రాసూరి వేణుగోపాల్,వంగ శ్రీధర్,రాపెల్లి ప్రవీణ్,నల్ల శివ,నునుగొండ రవి,ఆడిటర్స్ సిరిపురం వెంకటేష్,కోటగిరి మహేష్, ఆదర్శనగర్ కాలనీ వాసులు,యువకులు,మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవానీ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ శ్రీ భవానీ సేవా సమితి నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగా యి. ఇట్టి ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడుగా రాయిల్ల జనార్ధన్, ముఖ్య సలహాదారుడుగా గంగాధరి సురేష్, నూతన అధ్యక్షుడుగా శ్రీగద్దె సుమన్, ఉపాధ్యక్షులుగా కొయల్ కర్ వినోద్,తొగిటి రవితేజ,ప్రధాన కార్యదర్శిగా మోర శశికాంత్, కోశాధికారిగా గట్టు నవీన్ కుమార్, సంయుక్త కార్యదర్శిలుగా దువ్వాక కృష్ణ చైతన్య,శ్రీ గద్దె శ్రావణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పారిపెల్లి శివ ప్రసాద్,కటుకం శివ కుమార్, గట్ల తరుణ్, కొరల్ కర్ ప్రవన్,కుంబలకర్ వెంకటేష్,కట్టెకొల అకిలేష్ లను ఏకగ్రీవంగా శ్రీ భవానీ సేవా సమితి సభ్యులు అందరు ఎన్నుకున్నారు.

## శాంతియుతంగా రేషన్ షాప్ బంద్ నిర్వహించారు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల ఒకరోజు శాంతియుతంగా రేషన్ షాప్ బంద్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్ర నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రెండు కలిపి ఐదు నెలల కమిషన్ ఒకేసారి డీలర్ల ఖాతాలో జామచేయాలి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాన్ని 17200 రేషన్ షాప్ డీలర్లు రెండు ప్రభుత్వాలను వేడుకొంటున్నాము. పాత పద్ధతి లోనే రేషన్ డీలర్లకు ఒకే సారి కమిషన్ ఇవ్వాలని కోరుచు న్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 5000 రూపా యలు గౌరవ వేతనము క్వింటాల్కు 300 రూపాయలు కమిషన్ ఇవ్వాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇరవై రెండు నెలలు గడిచిన కూడా ఇంతవరకు రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. నేడు నిరసన ద్వారా ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రేషన్ డీలర్ల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని కోరుకుంటున్నాం. మండలం రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కోప్పుల రాజు, కార్యవర్గ సభ్యులు కట్ట మధు, డీలర్లు సుభాష్, పొత్తూరి సురేష్ బాబు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంకు ఎంపీ నిధుల మంజూరు పత్రం అందజేత

**సూర్య, రాయికల్**



భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ తరపున మూడో వార్డు గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంటరీ సభ్యులు అరవింద్ ధర్మపురి మూడు లక్షల నిధులను ఎంపీ లాడ్స్ నుంచి మంజూరు చేశారు.ఇట్టి ప్రొసీడింగు పత్రం ను రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజలింగంకి అందజేసారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ఆయనిర్మాణం కొరకై ఎంపీ అరవింద్ కి విన్నవించగా,వెంటనే స్పందించి మంజూరు చేయడం జరిగినదని,వారికి రాయికల్ పట్టణ శాఖ,మూడో వార్డులో గల ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్, కుజారపు భూమేష్,బూత్ శక్తి కేంద్రం ఇంచార్జ్ సుంటి కీకర్ రాము,విట్టల్,మధు, బసవరాజ్,గణేష్,మాధవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం ఊరేగింపు

**సూర్య, తిమ్మాపూర్**

మండలంలో గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవాయిద్యాలు, మహిళల కోలాటం, యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మహాత్మానగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం చూపరులను అలరించింది. మండల కేంద్రంలో 9 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను శుక్రవారం గంగమ్మ ఒడికి నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన ఉత్సవాలను అత్యంత వైభవంగా జరిపారు.





## "జీఎస్టీ" తగ్గించడం పేద ప్రజల "వరం"

**సూర్య, కరీంనగర్ / రామడుగు**



కరీంనగర్ పట్టణం జ్యోతి నగర్ స్వామి వివేకానంద విగ్రహం వద్ద బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల రెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తగ్గించడంపై భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూదేశ ప్రజల ఆర్థిక పరిస్థితులకు దృష్టిలో పెట్టుకొని సామాన్య కుటుంబాలకు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా దోహదపడే విధంగా జీఎస్టీ కనిష్ఠ సమావేశం దేశ ప్రధాని మోదీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఏర్పాటుచేసి సామాన్యులకు మేలు చేశారని అన్నారు. జీఎస్టీని రెండు స్లాబులుగా 28% ఉన్న జీఎస్టీని 18% శాతం వరకు అలాగే 18% ఉన్న జీఎస్టీని 5% శాతం వరకు తగ్గించారని అలాగే నిత్యావసర వస్తువులైన పాలు బ్రెడ్ విద్యారంగంలో నోట్ బుక్స్ పెన్సిల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్‌లో సిమెంట్ స్టీల్ వంటి వాటిపై GST తగ్గించడం వల్ల మనదేశంలో మన ఉత్పత్తులను ఎక్కువగా అమ్మి దేశ జీడీపీని 6.5 నుండి భవిష్యత్తులో 8.5 వరకు పెంచే ఉద్దేశం తో మోదీ ముందు ఆలోచనతో తగ్గించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రయత్నం చేస్తున్నారు. జీఎస్టీ తగ్గించినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాపర్తి ప్రసాద్, జాన పట్ల స్వామి, రాగి సత్యనారాయణ, శక్తి కేంద్ర ఇన్చార్జులు ఎన్నం ప్రకాష్, శనకొండ వాసు, రేరెడ్డి శ్రీనివాస్, సిద్ధి సంపత్, పర్వతం మల్లేశం, ఉప్పరపల్లి శ్రీనివాస్, కుంగల రాజిరెడ్డి, వంగల రవి, గోపాల్, గోదరి నరేష్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, గాజ రమేష్, ఉప్పల ఆంజనేయులు, గోలి సంజీవ్, పరకాల ఆంజనేయులు, కేశవరెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్యన్ ట్రీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, గణపతి నిమజ్జనోత్సవం

**సూర్య, కరీంనగర్**




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్స వం, గణపతి నిమజ్జనోత్సవం సందర్భంగా భజన కార్యక్రమాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని గణపతి ముందు దీపప్రజ్వలనతో, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలతో, దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు నిమజ్జనోత్సవం సందర్భంగా భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గురువు యొక్క గొప్పతనాన్ని ఎంతో చక్కగా వివరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో సానుకూల దృక్పథాన్ని ఏర్పరిచే విధానాన్ని ప్రయోగ పూర్వ కంగా వివరించగా, పాఠశాల చైర్మన్ బి రమణ రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గురు ముఖంగా చదివే విద్య విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిల బెడుతుందని, సమాజంలో గురువుల స్థానం మహోన్నతమైనదని తెలియజేశారు. భజన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. భగవతి ఆర్యన్ ట్రీల సాంప్రదాయం అనుసరించి ఎకో ఫ్రెండ్లీ నిమజ్జనోత్సవం విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఎంతో సాంప్రదాయంగా నిర్వహించారు.

## రామడుగు ఎంఈఓగా రంగనాథ శర్మ...

**సూర్య, రామడుగు**



రామడుగు మండల విద్యాధికారిగా జివివి రంగనాథ శర్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం మండలంలోని రుద్రవరం ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అంబటి వేణు కుమార్ ఆగస్టు 30న పదవీ విరమణ పొందారు.

## పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు గురుబ్రహ్మ అవార్డు

**సూర్య, కరీంనగర్**



అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకర్ మొహరిర్ కి ప్రతిష్టాత్మకమైన గురుబ్రహ్మ అవార్డు లభించింది. ఎస్ఆర్ఎఫ్ నిర్వహించిన ఒలంపియాడ్ టెస్ట్‌లో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నిన్న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన గురుబ్రహ్మ అవార్డు మహోత్సవంలో ప్రముఖ సామాజికవేత్త డా. జయప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకర్ మొహరిర్ విద్యా రంగంలో తన కృషి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ అవార్డు పొందిన ప్రిన్సిపాల్ శ్రీకర్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఈ ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన,అనుకర్ రావు, వి.యు యం ప్రసాద్, రష్మిత, టి.యస్.వి రమణ, రాకేష్, హన్మంతరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వినాయకుని నిమజ్జన మహోత్సవం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో తొమ్మిది రోజులపాటు నిర్వహించిన గణనాధుని ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జన ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "గణపతిని ఆరాధించడం ద్వారా జీవితంలోని విఘ్నాలు తొలగిపోతాయి. విద్యార్థులు తల్లిదండ్రులకు విధేయతతో, గురువులకు గౌరవంగా ఉంటే విజయాలు సులభం" అన్నారు. నిమజ్జన వేడుకలో విద్యార్థులు చేసిన నృత్యాలు, జైకారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకులకు సన్మానం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలోని అధ్యాపకులను విద్యార్థులు కళాశాల యాజమాన్యం ఎర్రం శెట్టి మునీందర్ ఘనంగా సన్మానించడం జరిగింది.

## చంద్రగ్రహణం నాడు స్వామి వారి ద్వార బంధనం

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంను ఈనెల 7 ఆదివారం రోజున చంద్రగ్రహణం సంభవించు చున్నందున స్వామి వారి ప్రధాన దేవాలయంతో పాటుగా గ్రామ దేవాలయమును కూడా ద్వార బంధనము చేయబడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ ప్రకటన ద్వారా తెలియజేశారు. మరుసటి రోజు సోమవారం మహా సంప్రోక్షణ జరిపిన పిదప ఉదయం 10 గంటలకు స్వామివార్లకు యథావిధిగా అభిషేకము, అన్ని ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయన్నారు. కావున స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాగలరని కోరుచున్నారు.

## ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు...

**- ఊరేగింపులు డీజే స్టెప్పులతో యువత నృత్యాలు**

**సూర్య, రామడుగు**



గత నెల 27న వినాయక నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు, గంగాధర, బోయినపల్లి, మల్యాల, కొడిమ్యాల, చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలలో వీధి వీధిన వినాయక మండపాలలో వినాయక విగ్రహాలను నెలకొల్పారు. గురువారం రాత్రికి నవరాత్రులు పూర్తవగా శుక్రవారం మండలంలోని గుండి, గోపాలరావుపేట, వేదిర, వెలిచాల,దేశరాజుపల్లితో పాటు అన్ని గ్రామాలలో శుక్రవారం సాయంత్రం నుండి వినాయక నిమజ్జనం ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. యువతీ యువకులు డీజే పాటలతో స్టెప్పులు వేస్తూ నృత్యాలు చేస్తూ హంగామా చేశారు. ఉండ్రాలయ్య దండాలయ్య ఉండ్రాలయ్య దండాలయ్యా.. అంటూ డీజే స్టెప్పులతో ఊరేగింపుగా వెళుతూ నృత్యాలు చేస్తూ ఆయా గ్రామాలలో చెరువుకుంటలలో వినాయక నిమజ్జనం పూర్తి చేశారు. నిమజ్జనం ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## బోర్ వెల్‌కు కృషి చేసిన కేంద్ర మంత్రి సంజయ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలోని శివాలయంనందు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తమ ఎంపి లాండ్స్ నిధుల నుండి కనపర్తి శివాలయం నందు బోర్‌వెల్ వేయించారు. ఇందుకు కృతజ్ఞత పూర్వకంగా మండల బిజెపి నాయకులు, కనపర్తి గ్రామ బిజెపి నాయకులు, దేవస్థానం కమిటీ వారు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్, కనపర్తి గ్రామ బూత్ అధ్యక్షులు చేతి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు బంగారు అభిలాష, కొయ్యడ శ్రీనివాస్, పర్లపల్లి అనిష్, అల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పర్లపల్లి స్వామి, పత్తి కొండల్ రెడ్డి, చిట్టిరెడ్డి కొండల్ రెడ్డి, బంగారు సారయ్య, అల్లపురెడ్డి కొమరా రెడ్డిలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**సూర్య, వీణవంక**



శుక్రవారం శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన సోమిడి తిరుపతి అను వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా గద్దపాక వాగు నుండి ఇసుక రవాణా చేస్తుండగా కాచాపూర్ గ్రామ శివారులో పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని కేశవపట్నం ఎస్ఐ తెలిపారు.

# వెళ్లి..రా.. గణపయ్య..

## - భాగ్యనగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో వినాయకుడికి వీడ్కోలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భాద్రపద మాసంలోని చతుర్థి తిథి నుండి తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజించిన ఆది దేవుడు వినాయకుడిని గంగమ్మ తల్లి ఒడికి ప్రజలు, భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. కరీంనగర్ పట్టణ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ఆనంద కోలాహాల మధ్య నిర్వహించారు. భజన సంకీర్తనలతో, మహిళలు కోలాటాలతో, గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ కాలనీ భక్తులు తరలివచ్చి వినాయక విగ్రహానికి మంగళ హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు పులిహోర, అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు చేస్తూ వెళ్లి..రా.. గణపయ్య..అంటూ గణపతిని గంగమ్మ ఒడికి చేర్చడం జరిగింది.







# తెల్లవారుజాము నుండే యూరియా కోసం ఎదురుచూపులు

## - రోడ్డుపైనే చాపతో బైఠాయించిన రైతు

**సూర్య, హుజురాబాద్**

యూరియా కష్టాలు... రైతులకు తప్పడం లేదు... యూరియా బస్తా కోసం శుక్రవారం తెల్లవారు జాము నుండే హుజురాబాద్ సింగిల్ విండో కార్యాలయం ముందు రైతులు బారులు తీరారు. గంటలుగా నిలుచోవడంతో ఇబ్బంది కావడంతో అమ్మనగుర్తికు చెందిన బరిగే గట్టయ్య అనే రైతు రోడ్డుపైనే చాప వేసుకుని కూర్చుని తమ నిరస నను తెలిపాడు. శుక్రవారం యూరియా లోడు వస్తుందని తెలుసుకున్న రైతులు తెల్లవారు జాము నుండే సింగిల్ విండో కార్యాలయం ముందు



బారులు నిలుచున్నారు. రైతులు బారులు తీరిన విషయం తెలుసుకున్న పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సింగిల్ విండో అధికారులు యూరియా కోసం లైన్లో నిల్చున్న వారికి టోకెన్లు పోలీసుల సహాయంతో అందిం చారు. ఒక రైతుకు రెండు బస్తాల చొప్పున టోకెన్లు అందించారు. కాగా వచ్చే లారీ లోడు కంటే ఎక్కువ మంది రైతులు లైన్లో ఉండడం తో వారికి సైతం టోకెన్లు ఇచ్చి శుక్రవారం యూరియా తీసుకొని వారికి మళ్లీ వచ్చినప్పుడు వారికే ఇవ్వడం జరుగుతుందని సింగిల్ విండో సీఈవో వివేక్ తెలిపారు. యూరియా కోసం రైతులు భారీ సంఖ్యలో ఉండటం.... వచ్చిన యూరియా కొంత మంది రైతులకు మాత్రమే సరిపోవడంతో మిగతావారు ఆందోళన చెందా రు. తమ పరిస్థితి ఏమిటని మూడో దఫా యూరి యా వారికి చల్లకపోతే దిగుబడి తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సరిపోయే విధంగా యూరియాను ఎందుకు తెప్పించలేకపోతుందని వారు అన్నారు. రైతులకు యూరియా అవసరాలు గుర్తించి ముందుగా ప్రభుత్వం జాగ్రత్త పడితే రైతులకు యూరియా కష్టాలు ఉండకపోయేవని వాం న్నారు. పనులన్ని వదులుకొని యూరియా బస్తాల కోసం యూరియా అమ్మే ప్రాంతాలలో వేచి ఉండడం సర్వసాధారణమైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రైతుల యూరియా కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు

## - మానకొండూర్ లో నాలుగు క్రేన్లు ఏర్పాటు

**సూర్య - మానకొండూర్ :**

కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మానకొండూర్ లోని నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించి సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చెరువు కట్టపై సీసీ కెమెరాతో నిఘాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాలంటీం ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సీపీ చేశారు.మానకొండూర్ చెరువు వద్ద గణేష్ నిమజ్జనం భక్తి శ్రద్ధల మధ్య మధ్య కొనసాగు తుంది. మండలంలోని వివిధ గ్రామాలలో తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించిన భక్తులు శుక్రవారం స్వామి వారిని వాహనాలలో పెట్టి గ్రామాలలోని పురవీధుల గుండా గణపతి బొప్పా మో రియా అంటు ఊరేగించారు. మానకొండూర్ చెరువులో మానకొండూర్ తో పాటు ముంజంపల్లి,



శ్రీనివాస నగర్, అల్లునూర్, కరీంనగర్ చెందిన వందలాది విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకవచ్చి అధికారులు ఏర్పాటు చేసిన క్రేనుల సహాయంతో నిమజ్జనం చేశారు. చెరువు కట్టపై మూడు క్రేనులు, హన్మాన్ ఆలయ సమీపంలో మరో క్రేనును అధికారులు ఏర్పాటు చేశారు. మొదటగా కరీంనగర్ చెందిన చిన్న విగ్రహాలు మద్యహ్నం నుంచే విగ్రహాలను భక్తులు నిమజ్జ్ఞనం చేశారు. భక్తుల సౌకర్యార్థం కోసం మంచి నీరు, టెంట్ తో పాటు కట్టకు ఇరువైపుల బారికేడ్లను ఏర్పాటు చేశారు. విద్యుత్, పీ.హెచ్. సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచారు. చెరువులో గజ ఈతగాళ్ళు,రెస్క్యూ టీం సభ్యులు నిమజ్జన ప్రాంతలో ఉన్నారు. వరంగల్ నుంచి కరీంనగర్ పోయే వాహనాలు మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ నుంచి ముంజంపల్లి మీదుగా తిమ్మాపూర్, ఎల్ఎండీ కరీంనగర్ కు దారి మళ్లించారు.కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు యదావిధిగా వెల్లుతున్నాయి. కరీంనగర్ చెందిన వినాయక విగ్రహాల నివ ఞ్జనం శనివారం ఉదయం వరకు కొనసాగే అవకాశం ఉంది.



# కొనసాగుతున్న ఎత్తిపోతలు

## - అన్నపూర్ణలో 2.93 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి 4 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోత కొనగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 2.93 టిఎంసి జలం చేరుకుంది. మిడ్ మానేరు నుండీ 12800 క్యూసెక్కుల నీరును ఎత్తి పోయగా,11 వ ఫ్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్ కు 9900ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

## క్యాన్సర్‌తో యువకుడు మృతి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం, వన్‌పల్లి గ్రామానికి చెందిన జింక బాబు ప్రభాస్ (23) క్యాన్సర్‌తో శుక్రవారం ఉదయం మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు సంవత్సరాలుగా అతను బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. తమ కుమారుడిని బతికించుకోవడానికి అతని తల్లిదండ్రులు తమకున్న పొలాన్ని అమ్మి లక్షల రూపాయలు ఖర్చు చేసినా, అప్పులు తెచ్చి లక్షలు ఖర్చు చేసిన ప్రయోజనం లేకపోయింది. ప్రభుత్వం సాయం కోసం అనేక సార్లు విన్నవించినా సహాయం అందలేదని, తమకు ప్రభుత్వం నుంచి సహాయం అంది ఉంటే తమ కుమారుడు బ్రతికేవాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఆవేదన మనసును కలచివేసేది.ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు స్థానికులు కోరారు.

## పాము కాటుతో 12 ఏళ్ల బాలిక మృతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన గర్వంద రవీందర్ చిన్న కూతురు గర్వంద దీప్తిక (12) పాము కాటుకు గురై శుక్రవారం మృతి చెందింది.పోలీస్ లు తెలిపిన వివరాలు ప్రకారం దీప్తి చొప్పదండిలో ఒక ప్రయివేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది.శుక్రవారం ఉదయం 11. 40 గంటల ప్రాంతంలో దీప్తి తన తండ్రి నడుపుతున్న కిరాణా షాప్ కు వెల్లింది.అక్కడ కూర్చొని ఉండగా పాము కాటు వేసింది. ఇది చుసిన పెద్ద కూతురు కేకలు వేయగా కుటుంబ సభ్యులు నగునుర్ ప్రతిమ హాస్పిటల్ కు తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందింది. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

# సాన్వి కళాశాల గణపతి నిమజ్జనం

**సూర్య కరీంనగర్**

గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా పూజలందుకొని విద్యార్థినీ విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ గణపతి బప్పా మోరియా అంటూ, వినాయకుని కీర్తిస్తూ,విద్యార్థుల ఆనంద నృత్యాలతో డప్పు చప్పుళ్ళ మధ్య సాన్వికళాశాల గణనాయకుడు నిమజ్జనానికి తరలి వెళ్లారు. కార్యక్రమం లో కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్, ప్రిన్సిపాల్ రత్నాకర్, మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరు నెలలుగా జీతాలు లేకపోతే మేమెలా బతకాలి...?

## - ఆసుపత్రి ముందు సిబ్బంది సమ్మె



**సూర్య, హుజురాబాద్**

రేక్కాడితే డొక్కాడని చిన్న వేతనాలు కలిగిన సిబ్బందిమి, మాకు ఆరు నెలలుగా జీతాలు రాకపోతే మేమెలా బతకాలని...? మాపై కని కరం చూపాలని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి చెందిన పలువురు కాంట్రాక్టు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు వారు సిఐటియు నాయకులతో కలిసి సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆరు నెలలుగా కాంట్రాక్టు సిబ్బందికి వేతనాలు రాక పోవడం, వారి కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సివిల్ హాస్పటల్ వర్కర్స్ అనారోగ్యానికి గురైన ప్రజలకు సేవలు అందించే ఫ్రంట్ లైన్ వర్కర్స్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం, సమయానికి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులు గురి చేయటం చాలా దుర్మార్గం అని అన్నారు. ఇచ్చే జీతాలు తక్కువని, అవి కూడా సమయానికి ఇవ్వకుండా ఉంటే ఎలా అని అన్నారు. కాంట్రాక్టు సిబ్బంది సమ్మె చేస్తున్నడంతో స్పందించిన ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి కాంట్రాక్టర్ తో మాట్లాడి మూడు నెలల జీతాలు సోమవారం లోగా అందించే ఏర్పాటు చేస్తామని కార్మికులకు స్పష్టం చేయడంతో వారు శాంతించి సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా కమిటి సభ్యులు కదిరే రమేష్, యూనియన్ నాయకులు రాజయ్య, స్వరూప, రాధ, అనిత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పట్ల హుజురాబాద్ లో బిజెపి సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



ప్రధాని మోడీ జీఎస్టీని తగ్గిస్తూ పేద, రైతు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల శు క్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేక%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ఎన్డిఏ ప్రభుత్వం ముందుకెళ్తోం దన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని, దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని అన్నారు. నిత్యవసర వస్తువులన్నింటిని 18 శాతం నుంచి 5 శాతం కి తగ్గిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని, రైతులు, ఉద్యోగులు నిరాశ చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, ఎండి. అజార్, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, బొరగాల సారయ్య, నరాల రాజశేఖర్, పడారి కొమరయ్య, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మర్రి రవీందర్, చీదురాల శ్రీనివాస్, లక్ష్మి, దేవరాజ్, పృథ్వీ, కరుణాకర్, ఒడ్నాల చంద్రిక, మోతే తిరుపతి, పోతుల సంజీవ్, నాంపల్లి సుమన్, పవన్, సంతోష్, వెంకటేష్, రాజు, యాట రాజేష్, కొండల్ రెడ్డి, సదయ్య, భాస్కర్, సాల్మోహన్, దేవేంద్ర, శివకృష్ణ, ఐలయ్య, క్యాస వెంకటేష్, నీలం రవీందర్, అనిల్, రాజశేఖర్, సురేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా గణనాథుని నిమజ్జనం వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో నక్క బాయ్స్,( శ్రీరామసేన )సారధ్యంలో గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణేష్ ని భక్తుల కోలాటాల మధ్య తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు. గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో బాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు శుక్రవారం లక్కీ డ్రా నిర్వహిం చారు. లడ్డు లక్కీ డ్రా ద్వారా బొమ్మ కంటి రిషిత భార్గవ్ దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ భార్గవ్ కు లడ్డును అందించి సన్మానించి అభినందించారు. అనంతరం స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతిని తొమ్మిది రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావాలని సుఖశాంతులతో ప్రజలందరి దీవించాలని ఆకాంక్షించారు.



## ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు చేయడం శుభ పరిణామం

**సూర్య రామడుగు**



కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ జీవిత బీమా ఆరోగ్య బీమాపై జీఎస్టీ ని రద్దు చేయడం వల్ల పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు వెనుకబడిన వర్గాల వారికి ఆరోగ్యపరమైన అవసరాలలో ఎలాంటి ఫీజులు చెల్లించకుండా వైద్య సేవలు అందడం ద్వారా ఇన్సూరెన్స్ వ్యాపారం పెరుగుతుందని తద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అత్యవసర సమయంలో ఆరోగ్య భీమా వల్ల కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని జీవిత బీమా ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కలుగుతుందని గతంలో కూడా వీటిపై జిఎస్టి ఎత్తివేయాలని గత ప్రభుత్వాలను కోరినాలని అది ఆలోచించి ఈ రోజు కార్యరూపం దాల్చడం శుభదాయకం సంతోషదాయకమని ప్రముఖ సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని విద్యను నేర్పిన గురువుగా భవిష్యత్ మార్గదర్శకులుగా భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో అత్యున్నత పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులందరికీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. నోబెల్ బహుమతికి నామినేటెడ్ కాబడిన గొప్ప సాహితీవేత ప్రముఖ విశ్వవిద్యాలయంలో బోధించిన విద్యావేత్త ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు ఏర్పరిచిన గొప్ప దౌత్యవేత రాష్ట్రపతి పీఠాన్ని అధిరోహిం చిన తొలి విద్యావేత్త అని ప్రముఖ వ్యాపారి సామాజికవేత ఎం శ్రీనివాస్ కుమార్ కొనియాడారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. సమస్త ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సమీ మాట్లా డుతూ సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచ నాలని బోధించాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు. అనంతరం సిరిసిల్ల పట్టణం లోని ఇస్లాంపూర్ యూత్ ఆధ్వర్యంలో తయారుచేసిన కేర్ ఫాతిహాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎండి సలీం, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్,రైస్, మునీర్,ఫయాజ్, అంజాద్,షాదాబ్, చాంద్,పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద భక్తులకు మహా అన్న ప్రసాదం

**సూర్య వీణవంక**



వీణవంక మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. చివరి రోజైన శుక్రవారం వీణవంక, లక్ష్మక్క పల్లి గ్రామాలలో శ్రీ అభయాంజనేయ కమిటి ఆధ్వర్యంలో ఉత్సవాలను పురస్కరించుకొని విగ్రహ దాత గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో దాతలు మర్రి శ్రీను, మర్రి రాజు లు మహా అన్న ప్రసాద కార్యక్రమంను నిర్వహించారు.



## ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం

### - భక్తి, శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది
### - గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ భవన్ గోపాల్ రావు పేట లో భర్కత్ అలీనేరెళ్ల అజయ్ దాసరి అజయ్ అనే ప్రభుత్వ ఉపాధ్యా యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లు హన్మాండ్ల రాజిరెడ్డి ఆనంతుల శివప్రసాద్ గార్ల జన్మదినం సందర్భంగా గోపాల్ రావు పేట మార్కెట్ లో ప్లాస్టి రహిత సమాజం కోసం క్లాత్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ పాకాల రాములు, కోశాధికారి గౌడుగు అంజి యాదవ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్స్ ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, మూల అనంత రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియా లో పర్యటించిన సి.సి.ఎఫ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియాలో శు క్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ (కాళేశ్వరం సర్కిల్) డాక్టర్ బి. ప్రభాకర్ (ఐ.ఎఫ్.ఎస్) పర్యటించారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.దంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రామగిరి అతిథి గృహం నందు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు. తదుపరి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీ.ఎఫ్.ఓ.శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్, జూనియర్ ఫారెస్ట్రీ అధికారి మేఘన తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వ్యక్తికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని తెనుగువాడకు చెందిన తాళ్లపల్లి సారయ్య గౌడ్ అనే వ్యక్తి శుక్రవారం కోతుల దాడిలో గాయపడ్డాడు. ఉదయం ఇంటి నుండి దుకాణానికి వెళ్తుండగా కోతులు ఒక్కసారిగా దాడి చేయడంతో ఆయన గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ ఆయనకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరిపారు. పట్టణంలో తీవ్రంగా ఉన్న కోతుల బెడదను సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డైరెక్టర్(ఈఅండ్‌పిఎం) ని కలిసిన కోల్ మూమెంట్ ఈడి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) %ు% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్) శుక్రవారం సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ%ు%ఎం) మోకాళ్ళ తిరుమలరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'ఖని' లో ఘనంగా గణనాథుల నిమజ్జనం

**సూర్య-గోదావరిఖని:**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొలువుదీర్చిన గణనాథులను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గోదావరిఖని పట్టణ చౌరస్తాలో ఈసారి కొత్తగా రంగు రంగుల కాగి తాలు, పూలు, విద్యుద్దీపాల నడుమ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వినాయక విగ్రహా లకు స్వాగతం పలికారు. కన్నుల పండువగా గణనాథుల శోభయాత్ర జరిగింది. దారి పొడవునా భజనలు, బ్యాండు చప్పుళ్లు, నృత్యాల హోరుతో వైభవంగా



సాగిన వినాయక నిమజ్జనోత్సవం లో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి%ౌ%జై జై గణపతి.., గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డూ కాలియా అంటూ భక్తులు, యువతీయువకుల నినాదాలు మిన్నంటాయి. గణనాథులకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ తో పాటు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, కాసిపేట లింగయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, కౌశిక హరి, బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం తోపాటు పాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులు స్వాగతం పలికారు. పట్టణానికి సమీపంలోని గోదావరి నది వంతెన వద్ద నుంచి గణనాథులను నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. గణనాథుల శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా, ప్రశాంతమైన వాతావరణంలో



వినాయకుల నిమజ్జనం జరిగేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా గోదావరి నది వద్ద భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖ, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రశ్నాపత్రాన్ని అందుకున్న

## మండల సమైక్య అధ్యక్షురాలు అంజలి

**సూర్య మల్యాల**



ఉత్తమ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అంజలి అందుకున్నారు మల్యాల మండలం, ముత్యంపేట గ్రామం కొండగట్టు కి చెందిన అంజలి ఉషోదయ మండల సమాఖ్య అధ్యక్షులుగా చేసిన కాలంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గా పని చేస్తూ విశేష కృషి చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో అంజలి ను అభినందించి అవార్డు ప్రశంస పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందజేశారు. అభినందించిన అధికారులు గతంలో అంజలి మండల సమైక్య అధ్యక్షులుగా చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్గా విశేష సేవలు అందించినందుకు గాను ఈరోజు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా జిల్లా అధికారులు గౌరవ డిఆర్డిఓ రఘువరన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అలాగే అడిషనల్ డిఆర్డిఓ డీఈఓ ఏపియం దేవరాజ్, చిన్న రాజయ్య ఉషోదయ మండల సమాఖ్య సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు అభినందించారు

## ఘనంగా గణేష్ నవరాత్రులు వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం రాసిగుట్ట తండాలో సంత్ సేవాలాల్ మారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రులు నిర్వహించారు ఈ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరాం నాయక్ శ్రీకాంత్ తాండవాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

**సూర్య,రాయికల్**



మండలం లోని రామాజీపేట గ్రామంలోని శ్రీ శివాజీ రెడ్డి యూత్,నేతాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.రెడ్డి యూత్ వారు పచ్చదనంతో కూడిన కొబ్బరి పందిరి మధ్య మట్టి వినాయకుని ప్రతిమ చూపరులను ఎంతో ఆకట్టుకుంది.భక్తి, ఆహ్లాదంతో పాటు పర్యావరణహితంగా నిర్వహించిన వినాయక నిమజ్జనాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట యూత్ సంఘం సభ్యులు, మహిళలు,యువతి యువకులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నివారణకు అవగాహన అవసరం..



**సూర్య రామడుగు**
తెలుగు రాష్ట్రాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన లి"సరైన అవగాహనే సైబర్ క్రైమ్స్ కు నివారణ"లి అనే పోస్టర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిలి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం లిసైబర్ సత్యాగ్రహ తెలుగు రాష్ట్రాల కన్వీనర్, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్‌లి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ "ప్రస్తుత డిజిటల్ యుగంలో చిన్న పొరపాటే పెద్ద నష్టానికి దారితీసే ప్రమాదం ఉంది. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి, ప్రతి పాఠశాలకు చేరాలి" అని అన్నారు.గజ్జెల అశోక్ మాట్లాడుతూ "సైబర్ నేరాల నుండి రక్షణకు లిసామాన్య ప్రజలలో అవగాహనే ప్రధాన ఆయుధంలి. యువత, మహిళలు, ఉద్యోగస్తులు ఇలా అందరికీ ఇది అవసరం. అందుకే ఈ పోస్టర్ రూపంలో ప్రామాణికమైన సమాచారాన్ని పోతిరెడ్డి మాధవ రెడ్డి, సైబర్ వారియర్ సహకారంతో అందించేందుకు ముందుకువచ్చాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా కార్యదర్శి వేముండ్ల కుమార్, జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల నర్సయ్య, జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, అజయ్ జేరిపోతుల, వెంకటేష్ జేరిపోతుల, సతీష్ జేరిపోతుల, చందు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

### - భక్తులతో హోరెత్తిన గణేశుని మండపాలు

**సూర్య ఎండపల్లి**
మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా మండలంలోని పలు కాలనీల్లో యువత, భక్తులు, కుల సంఘాల,ఆధ్వర్యంలో గణేశుని కళ్యాణ మండపం భక్తులతో హోరెత్తింది, అర్చకుల శాస్త్రోక్త ,వేదమంత్రాలు నడుమ భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం భక్తులకు నిర్వాహకులు స్వామివారి ప్రసాదం అందజేశారు, దానిలో భాగంగా శుక్రవారం స్వామి వారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చి గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో పాలుపంచు కున్నా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాలుపంచుకున్న యూత్ సభ్యులకి, నిర్వాహకులకి భక్తులకి ఆ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు, కాగా సాయంత్రం నిర్వాహకులు నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకుని, సంగీత వాయిద్యాలతో డీజే చప్పుల్లతో,భక్తులకు కేరింతల నడుమ యువత నృత్యాలతో శాంతియుతంగా,స్వామివారిని గంగమ్మ ఒడికి సాగనంపారు,కాగా మండలంలో అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో 11 వ రోజున కూడా నిమజ్జనం జరిగే అవకాశాలు ఉన్నాయి.

## గంగమ్మ ఒడికి నిమజ్జనానికి తరలిన గణనాథుల విగ్రహాలు

**సూర్య జూలపల్లి**



మండలంలో గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. మంగళవాయి ద్యాలు, మహిళల కోలాటం, యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం చూపరులను అలరించింది.మండల కేంద్రంలో 9 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను శుక్రవారం గంగమ్మ ఒడికి నిమజ్జనానికి తరలించారు.నిమజ్జన ఉత్సవాలను అత్యంత వైభవంగా జరిపారు. ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## గణపతి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న ముస్లిం యువకుడు

### - వెల్లి విరిసిన మత సామరస్యం

**సూర్య,హుజురాబాద్.**



హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతి లడ్డుకు వేలం వేయగా ముస్లిం యువకుడు ఆలీ దక్కించు కున్నాడు. గణపతి చేతిలోని లడ్డు ముస్లిం యువకుడు వేలంపాటలో దక్కించుకోవ డానికి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు యూత్ అసోసియేషన్ నిర్వహించగా శుక్రవారం సుమారు 15 కిలోలు ఉండే లడ్డును వేలంపాటలో పట్టణానికి చెందిన ఎండి నవాబ్ సౌండ్స్ నిర్వాహకుడు అలీమ్ రూ.10,116 లకు లడ్డును దక్కించుకునీ తన మతసామరస్యాన్ని ప్రదర్శించారు. లడ్డు దక్కడం పట్ల అలిమ్ సంతోషం వ్యక్తం చేశారు.

## "పూరెళ్ళ రాజశేఖర్" దంపతులను "సన్మానించిన మాల సంఘం"

**సూర్య రామడుగు**



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామడుగు మండల కేంద్రంలోని మాల సంఘం యూత్ సభ్యులకు వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ పూరేళ్ల రాజాశేఖర్ దంపతులు వినాయక విగ్రహం స్పాన్సర్ చేసినందుకు వారికి మాల సంఘం తరపున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూరేళ్ల శేఖర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మూల వెంకటేష్ రామ్ పండు భాయ్, మాదం శివ మాదం దీపక్ కుమార్ సూర్య ప్రకాష్,దిలీప్, పల్నాటి అభిలాష్,కృష్ణ జవ్వాజి వెంకటేష్ ,అనురాగ్ బాబు అజయ్ సన్నీ,సిరికొండ అమర్ మధు సాయి మహిళలు పాల్గొన్నారు..

## డయల్ 100కు అనవసరంగా ఫోన్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### - ఎస్సై వేముల లక్ష్మణ్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో డయల్ 100కు ఫోన్ చేసి మిస్ యూస్ చేసిన వ్యక్తి పై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 100కు ఫోన్ చేసి న్యూసెన్స్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన బానోత్ తండా చెందిన మాలోత్ తిరుపతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. 100కు అనవసరంగా పలుమార్లు ఫోన్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేసిన మాలోత్ తిరుపతి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డయల్ 100 ప్రజల అత్యవసర అవసరాల కోసం ఏర్పాటు చేసిన సదుపాయం. ఇబ్బందుల్లో ఉన్నవారు సహాయం కోసం ఈ నంబరుకు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందిస్తారు. అలాంటి సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తే తప్పక కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# గణేశ రైతులకు యూరియా అందించేలా ఎమ్మెల్యే కవ్వంపల్లి 'కి బుద్ధి ప్రసాధించు.

**- ఇల్లంతకుంట లో వినాయక విగ్రహానికి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు.**



**సూర్య,ఇల్లంతకుంట.**
దేవుడా గణేష రైతులకు కావాల్సిన యూరియా తిప్పల మోరవినవయ్య, ప్రజా పాలన అని చెప్పుకుంటున్న మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వపల్లి సత్యనారాయణ కు బుద్ధి ప్రసాధించేలా చూడాలని ఇల్లంతకుంటలో వినాయక విగ్రహానికి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు.శుక్రవారం సీనియర్ నాయకులు రాగటి రమేష్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు గత నెల రోజులుగా నిద్రహారాలు మాని, పండగ పూట కూడా క్యూలైన్ లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.రైతులు ఇబ్బంది పడుతున్న మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పట్టించుకున్న పాపానపోలేద న్నారు.ఎమ్మెల్యే రైతులకు యూరియా అందజేసే విదంగా మంచి బుద్ధి ప్రసాదించాలని గణనాథునికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, మాజీ ఎంపీటీసీ సావనపల్లి వనజ-అనిల్, మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్, అనంతారం గ్రామశాఖ అధ్యక్షులు మల్యాల రాజశేఖర్, దయ్యాల మహేష్,ఎండి సమీర్, గొర్రె విక్కీ,గుర్రం తిరుపతి రెడ్డి, పండగ వేణు,నందు,పండగ అర్జున్,లింగంపల్లి బాబు, చింటూ, దాసరి కిరణ్, నవీన్, సన్నీ, అఖిల్, ఇమ్రాన్, బైరి మహేష్, బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముసుగులో దాడులు చేస్తే సహించేది లేదు.



**సూర్య, ఎల్లారెడ్డిపేట**
రైతుల ముసుగులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానని మీడియాలో మాట్లాడడం సహించరాని విషయం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మన్ ను రైతుగా చూపెట్టి రైతు పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తన ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని దూషించి ఆ వీడియోను బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని గ్రూపులలో షేర్ చేయడం జరిగింద న్నారు. అంతేకాకుండా ఆయనపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టకముందే ఆయనను పరామర్శించడం, మాజీ మంత్రి కేటీఆర్ తో వీడియో కాల్ మాట్లాడించడం జరిగిందన్నారు. లక్ష్మణ్ పైన కేసు నమోదు అయితే దానిని రైతులపై కేసు పెట్టినట్టుగా చిత్రీకరించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో బొప్పాపూర్ యూరియా సెంటర్ దగ్గర లేగల సతీష్ ఇల్లందుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ పై దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు. ఇక నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు విధానాలు అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని కఠినంగా చట్టపరంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, నాయకులు చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, కొంగరి కృష్ణారెడ్డి, మెండు శ్రీనివాస్, చెట్టుపెల్లి బాలయ్య, బండారి బాల్ రెడ్డి, ఎడ్ల రాజకుమార్, రాములు, శ్రీనివాస్ గౌడ్, మహేందర్, చల్ల పద్మా రెడ్డి, నవాబ్, బిపేట రాజు, ఎలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**సూర్య సిరిసిల్ల టౌన్**
కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ స్లాబులను సవరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాదాభిషేకాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు పై ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ రోజువారీ అవసరాలైన వస్తువులు చవకగా లభిస్తాయని,రవాణ,ఎలక్ట్రికల్,వైద్యం ఖర్చులు తగ్గుతాయని దీనివల్ల ద్రవ్యోల్బణం తగ్గి మార్కెట్ ధరలు నియంత్రణలోకి వస్తాయని తెలిపారు.పేదలకు,మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్షంగా,పరోక్షంగాను లబ్ధి చేకూరుతూ ఉపశమనం లభిస్తుందని అన్నారు.జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మ్యాన రాంప్రసాద్,మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఆడెపు రవీందర్,బీజేపీ జిల్లా నాయకులు బర్కం లక్ష్మి నవీన్ యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, మోర రవి,మోర శ్రీహరి,దూడం సురేష్,శేఖర్, దేవరాజ్,నరసయ్య,బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం

**- భక్తి, శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది**

**- గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**
వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య రామడుగు**
రామడుగు మండలం గోపాలరావు పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ భవన్ గోపాల్ రావు పేట లో భర్కత్ అలీనేరెళ్ల అజయ్ దాసరి అజయ్ అనే ప్రభుత్వ ఉపాధ్యా యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లు హన్మాండ్ల రాజిరెడ్డి ఆనంతుల శివప్రసాద్ గార్ల జన్మదినం సందర్భంగా గోపాల్ రావు పేట మార్కెట్ లో ప్లాస్టి రహిత సమాజం కోసం క్లాత్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ పాకాల రాములు, కోశాధికారి గొడుగు అంజి యాదవ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్స్ ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, మూల అనంత రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియా లో పర్యటించిన సి.సి.ఎఫ్

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగుండం-3 ఏరియాలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ (కాళేశ్వరం సర్కిల్) డాక్టర్ బి. ప్రభాకర్ (ఐ.ఎఫ్.ఎస్) పర్యటించారు.ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.డంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రామగిరి అతిథి గృహం నందు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు. తదుపరి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీ.ఎఫ్.ఓ.శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్, జూనియర్ ఫారెస్ట్రీ అధికారి మేఘన తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వ్యక్తికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**
హుజురాబాద్ పట్టణంలోని తెనుగువాడకు చెందిన తాళ్లపల్లి సారయ్య గౌడ్ అనే వ్యక్తి శుక్రవారం కోతుల దాడిలో గాయపడ్డాడు. ఉదయం ఇంటి నుండి దుకాణానికి వెళ్తుండగా కోతులు ఒక్కసారిగా దాడి చేయడంతో ఆయన గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ ఆయనకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరిపారు. పట్టణంలో తీవ్రంగా ఉన్న కోతుల బెడదను సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## జిఎస్టి తగ్గింపు..ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య,ముస్తాబాద్**
ముస్తాబాద్ పట్టణంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జీఎస్టీ సుంకాన్నిపెద్ద శాతంలో తగ్గించినందుకు ఈ కార్యక్రమానికి చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిత్యవసర సరుకులకుపై జిఎస్టి 5శాతం, మరికొన్నిటికి పూర్తి మినహాయింపు ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,చిట్టినేని శ్రీనివాస్ రావు,మీస శంకర్,కమిటీకారి పద్మ,బిజెపి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలకు ప్రతీక మీలాద్ ఉన్ సభి

**- నూర్ భాష సంఘ మండల అధ్యక్షుడు మొహ్మాద్ సలావుద్దీన్.**

**సూర్య, ఇల్లంతకుంట**
ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మీలాద్ ఉన్ నభి అని నూర్ బాష సంఘం మండల అధ్యక్షులు మొహమ్మద్ సలావుద్దిన్ అన్నారు.మహ్మద్ ప్రవక్త జయంతి మిలాద్ ఉన్ నబీ పర్వదినం తోపాటు, గణేష్ నవరాత్రోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా మనమంతా ఒక్కటేనని ఏ పండగ వచ్చిన అన్నదమ్ముళ్ల, అక్క చెల్లెలా మాదిరిగా కలిసి మెలసి పండుగలు జరుపుకుంటున్నామన్నారు.



## గురువులను గౌరవించడం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

**సూర్య, ఎల్లారెడ్డిపేట**
తమకు విద్యా బుద్ధులతో పాటు క్రమ శిక్షణ సద్గుణాలు నేర్పించి సన్మార్గంలో పయనించే గురువులను పూజించడం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది అని మండల విద్యాధికారి జి.కృష్ణహరి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురుపూజ దినోత్సవంలో పాల్గొన్న ఎంఈఓ కృష్ణ హరి మాట్లాడుతూ ఒక విద్యార్థిని తల్లిదండ్రుల కంటే ఎక్కువగా తీర్చిదిద్ది విద్యాబుద్ధులు నేర్పించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులను గురువులు తమ పిల్లల్లాగా భావించి చదువులు నేర్పించడం జరుగుతుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి విద్యాధికారి తో పాటు ఉపాధ్యాయులను సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి, నాయకులు చెన్ని బాబు, మండే శ్రీనివాస్, గుర్రం రాములు, చెట్టుపల్లి బాలయ్య, ఎడ్ల రాజ్ కుమార్, బండారి బాల్ రెడ్డి, పందిర్ల శ్రీను, ఇలియాస్, బిపేట రాజు, చందు, నవాబ్, చల్ల పద్మా రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు తదితరు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా గణనాథుని నిమజ్జనం వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో నక్క బాయ్స్,( శ్రీరామసేన )సారధ్యంలో గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణేష్ ని భక్తుల కోలాటాల మధ్య తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు. గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో బాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు శుక్రవారం లక్కీ డ్రా నిర్వహించారు. లడ్డు లక్కీ డ్రా ద్వారా బొమ్మ కంటి రిషిత భార్గవ్ దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ భార్గవ్ కు లడ్డును అందించి సన్మానించి అభినందించారు. అనంతరం స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతిని తొమ్మిది రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావాలని సుఖశాంతులతో ప్రజలందరి దీవించాలని ఆకాంక్షించారు.

# కూనారం నుంచి పెద్దరాతుపల్లి వరకు తారు రోడ్డు మంజూరు

## - రూ 10 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
## - కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామము నుంచి పెద్దరాతుపల్లి గ్రామ చెంచు కాలనీ వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూ 10 కోట్లు ప్రభుత్వ నుంచి మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తెలిపారు. పెద్దరాతుపెల్లి నుంచి కునారం వెళ్లేందుకు అడవితోపాటు, కొండలు ఉన్న కారణంగా గతంలో రెండు గ్రామాల ప్రజలు కాలినడకనే అడవి బాటన నడిచి వెళ్లి ఇబ్బంది పడే వారని అన్నారు. గతంలో ఈ రెండు గ్రామాల మధ్య రహదారి నిర్మాణంనకు సర్వే జరిగిన నిధులు మంజూరు కాలేదన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పెద్దరాతు పెల్లి నుంచి కునారం వరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తారు రోడ్డు కోసం రూ 10 కోట్లు



మంజూరు చేయించారన్నారు. త్వరలో రహదారి పనులు కూడా ప్రారంభమైతాయన్నారు. తారురోడ్డు నిర్మాణం కోసం పది కోట్లు మంజూరు చేయడంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో వందల కోట్ల నిధులు తీసుకొస్తున్న ఎమ్మెల్యేకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్యలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- సుల్తానాబాద్**



మధ్యతరగతి, బీద, బడుగు బలహీన పేద వర్గాలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం వివిధ వస్తువులపై జీఎస్టి తగ్గించడాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ వివిధ ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యావసర వస్తువులు, జీవితబీమా, ఆరోగ్య బీమా,వ్యవసాయ పనిమొట్లు, ట్రాక్టర్లు, ఇతరత్ర వస్తువులపై జిఎస్టి తగ్గించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు నిత్యవసర వస్తువులపై జిఎస్టి విధించి ప్రజలపై భారం మోపారని, నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, లంక శంకర్, కామని రాజేంద్రప్రసాద్, చాతరాజు రమేష్, ఎల్లేంకి రాజు, యెగోళపు శ్రీనివాస్, కొల్లూరి సంతోష్ కుమార్, ఉషణ అన్వేష్ యాదవ్, భూసరపు సంపత్, చిట్టవేని సదయ్య, గుడ్ల వెంకటేష్, గజాభీంకార్ పవన్, ఐలవెన తిరుపతి,మల్కా భాగ్యలక్ష్మి, మటూరి లత,మహేష్, సతీష్ పాల్గొన్నారు.

## దుబాయిలో గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

**- స్వదేశీ మమకారముతో విదేశంలో కూడా స్వదేశీ సంస్కృతిని వీడని తెలుగువారు**

**సూర్య చందుర్తి**

ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీటమెక్కిన ఎవ్వరేమనినా పొగడరా నీ తల్లి భూ భారతిని అన్న గురజాడ మాటలను నిజం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర తెలుగు వాళ్ళు. జీవనోపాధి కొరకు దుబాయ్ వెళ్లి తాత్కాలిక జీవనం సాగిస్తున్న తెలంగాణ తెలుగువాళ్లు గత 13 సంవత్సరాల క్రితం విఘ్నేశ్వర సేవా సమితిని దుబాయ్ లో ఏర్పాటు చేసి అప్పటినుండి ఇప్పటివరకు అరబు దేశమైనప్పటికీ దుబాయిలో గణేష్ నవరాత్ర ఉత్సవాలను. జరుపకొని భారతీయ సంస్కృతిని చాటి చెప్పడం తెలుగు వాళ్లకే దక్కిందని నిన్నటి రోజున దుబాయిలో జరిగిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జనకార క్రమాన్ని సూచి చెప్పక తప్పదు. గణేష్ నిమజ్జనాన్ని భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమాల మధ్య చేయడం జరిగిందని సేవా సమితి సభ్యులు చరవాణి ద్వారా మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులలో విఘ్నేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తో పాటు జగిత్యాల జిల్లా నిజామాబాద్ జిల్లా కామరెడ్డి జిల్లా వాసులు ఈ కార్యక్రమములలో పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్త మల్లేశం, శ్రీ ధర్ల రవి, మరి శేఖర్, మార్త రమేష్, సుమన్, తిరుమల్ రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాను సారం జీవో నెంబర్ 99 రద్దు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8న 119 ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడిలో భాగంగా వేములవాడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో చందుర్తి మండల ప్రతి ఒక్క మాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారంఏర్పాటుచేసిన మండల మాలల సమావేశంలో మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ నీరాటి శ్రీనివాస్, అధ్యక్షులు బత్తుల కమలాకర్ ఈ సందర్భంగా మాలలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వము, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము కుమ్మక్కై 2011 జనాభా లెక్కల ప్రకారం మాలలు తక్కువ ఉన్నారని అంటూ రిజర్వేషన్ను తగ్గిస్తూ మాలలకు అన్యాయం చేస్తున్నారని 16% ఉన్న మాలల రిజర్వేషన్ను 22 శాతానికి పెంచాలి గాని తగ్గించడమేంటని మాలలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా దెబ్బతీయటమే రెండు ప్రభుత్వాలు పనికట్టుకున్నాయని వెంటనే 99 జీవోను రద్దు చేసి మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని ఈ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ ముట్టడి కార్యక్రమంలో మాల ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు మాల సామాజిక వర్గం ప్రతి ఒక్కరూ పాల్గొని మాల బిడ్డలకు అన్యాయం జరగకుండా చూడాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఏసు కుమార్, ప్రదీప్, బత్తుల శ్రీనివాస్, నవీన్, స్వామి, దేవయ్య, శ్రీనివాస్, ముత్తయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని సన్మానించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంబాల తిరుపతిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయం ఆవరణలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆడెపు శ్రీదేవి రాజు, మాదాసు సతీష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, మార్కెట్ డైరెక్టర్ ఎనగంటి రవి, ఆడెపు శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్, గోలి సుధాకర్, శంకర్, రవి, ఓడ్నాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నివసిస్తున్న బూర్ల వెంకటి(90) అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ తరపున 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, కుక్క ప్రసాద్ లతో పాటు బంగారు గట్టయ్య, బంగారు మహేష్, నామని రాయలింగు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతైన వ్యక్తి లభ్యం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో బంధువుల అంత్యక్రియలకు వెళ్లి స్థానిక గిద్ద వాని కుంటలో స్నానం చేస్తూ గురువారం గల్లంతైన వ్యక్తి శవం శుక్రవారం లభ్యమైనట్లు కాల్వ శ్రీరాం ఎస్సై వెంకటేష్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఎస్ ఐ వెంకటేష్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అటికం శంకర్ గౌడ్ గురువారం నుండి కుంట వద్ద గల్లంతైన దబ్బేట అనిల్ శవం కోసం పర్యవేక్షించారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం శవం కుంటలో లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## రేషన్ డీలర్ల సమ్మె విజయవంతం

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండలంలో శుక్రవారం నిర్వహించిన ఒకరోజు సమ్మె విజయవంతంగా జరిగిందని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సుంక నపల్లి రాజయ్య, జిల్లా నాయకులు వేల్పూరి అశోక్ రావులు తెలిపారు. రోజు రోజుకి రేషన్ దుకాణాల అద్దెలు, కరెంటు బిల్లులు, ఇంటర్నెట్, హమాలీ చార్జీలు,గుమస్తాల చార్జీలు పెరిగిపోతూ డీలర్లకు పెనుబారంగా మారుతున్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ. 5000 కమిషన్ పెంపు వంటి హామీలను ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన ఇప్పటివరకు డీలర్ల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. వెంటనే కనీస గౌరవ వేతనం పెంచి కమిషన్ పెంచాలని,కేంద్ర ప్రభుత్వం ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు శంకర్ అయిట్ల రమాదేవి-శ్రీనివాస్, పుల్యాల సరిత-రవీందర్ రెడ్డి, సువర్ణ, రాజమ్మ, తిరుపతి తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో... విరాళాలు..!

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలో నెలకొల్పిన గణపతి మండపాలకు సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ సభ్యులు విరాళాలు అందజేశారు. బాపూజీనగర్-రూ.5564/-, దాసరి పల్లె-రూ.2000/-, న్యూ అంబేద్కర్ నగర్-రూ.2000/-, పిల్లి పల్లె-రూ.1564/-, సుభాష్ నగర్-రూ.1564/-, యాదవనగర్-రూ.1564/-, హనుమాన్ నగర్-రూ.1000/-, ఓల్డ్ ఎస్సీకాలనీ-రూ.1564/, హనుమాన్ నగర్ (హను మాన్ టెంపుల్)-రూ.1564/-, ప్రగతి నగర్-రూ.1200/-, కేశవనగర్- మొదటి బహుమతి స్పాన్సర్ - రూ.3000/-, అంబేద్కర్ నగర్ హాస్టల్ రోడ్-రూ.1564/-, గోకుల్ నగర్-రూ.1564/-, బాపూజీ నగర్ (మాతృ శ్రీ వీధి) -రూ.2000/-, కిష్టం పల్లె- 50 కిలోల రైస్, నాగారం - 25 కిలోల రైస్ & సరుకులు రూ.2564/-, కిష్టం పల్లె (హనుమాన్ టెంపుల్)-50 కిలోల బియ్యం, గణేష్ ఉత్సవ కమిటీ-రూ.2564/-, రామగిరి టెంపుల్ -50 కిలోల బియ్యం ను విరాళాలుగా అందించారు.